


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 354 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ ఆదివారం జులై 20 2025

## సీఏల భాగస్వామ్యంతో
# అవినీతికి చెక్

**-2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ లక్ష్యమన్న మంత్రి**

**-ఏపీ ఆర్థికాభివృద్ధిలో సీఏలు భాగస్వామ్యం కావాలన్న లోకేశ్**

**-జనవరిలో అమరావతికి క్వాంటమ్ కంప్యూటర్ వస్తోందని వెల్లడి**

**-ఐసీఏఐ 'స్ఫూర్తి' మెగా కాన్ఫరెన్స్ లో మంత్రి లోకేశ్ ప్రసంగం**


2

ది ఇన్ స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (%×జూ×%) అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిది. ఐసీఏఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ నవ్యోత్సాహంతో ఉంది. ఇది భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్ గా ఉందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఐసీఏఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన 'స్ఫూర్తి' పేరుతో నిర్వహించిన మెగా సీఏ విద్యార్థుల సమావేశానికి మంత్రి లోకేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ఐసీఏఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందింది. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇది. ఐసీఏఐ ద్వారా 10 లక్షల మందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతియేటా 2 లక్షలమంది పరీక్షలు రాస్తున్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసీఏఐ.

## ఆ డబ్బుతో ఐదు పోలవరం ప్రాజెక్టులు కట్టొచ్చు: - మంత్రి నిమ్మల

-అనకాపల్లి జిల్లాలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

-చోడవరం నియోజకవర్గంలో మంత్రి నిమ్మల పర్యటన

-ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల అమలును వివరించిన వైనం(




2

# పరిసరాలే కాదు... సమాజం కూడా క్లీన్‌గా ఉండాలి

**ఇంట్లో చెత్తను ఊడ్చినట్టే రాజకీయ నేరస్తులను కూడా ఊడ్చిపారేయాలని పిలుపు**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు తిరుపతిలో పర్యటించారు. నగరంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు. పరిసరాలే కాకుండా సమాజం కూడా క్లీన్ గా ఉండాలన్నారు.

"రాజకీయాలు కలుషితమయ్యాయి. నేర చరిత్ర ఉన్నవారు రాజకీయాల్లోకి వచ్చారు. ప్రజల ఆస్తులను కబ్జా చేస్తున్నారు. మీ ఇంట్లో చెత్తను ఊడ్చేసినట్లుగానే రాజకీయాల్లో ఉన్న మలినాన్ని కూడా క్లీన్ చేయాలి. నేర రాజకీయాలు మనకు అవసరమా? వాటిని అడ్డుకోలేమా? ప్రజలు ఆలోచన చేయాలి. 2019 ఎన్నికలకు ముందు నేను మోసపోయాను. సాక్షి అని ఒక పత్రిక పెట్టారు. దాంతో చేసేవన్నీ వెధవ పనులే. పేరు మాత్రం సాక్షి. బాబాయ్ గుండెపోటుతో చనిపోయాడని సాక్షిలో వేశారు. సాయంత్రానికి గొడ్డలిపోటు అని డ్రామాలాడారు. చివరకు నారాసుర చరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టి పత్రికలో రాశారు. ప్రజలు అయ్యో పాపం అనుకున్నారు. మళ్లీ మళ్లీ మోసం చేస్తే మనం మోసపోవాలా?" అని సీఎం ప్రశ్నించారు.

# టీడీపీ దుష్ట సంస్కృతికి ఈ వ్యాఖ్యలు నిదర్శనం


2

## 2029లో కూడా కూటమే
# అధికారంలోకి వస్తుంది

**-అధికారుల అంతు చూస్తామని జగన్ బెదిరిస్తున్నారన్న వీర్రాజు**

**-వైసీపీ నేతలు జైళ్లకు ఎందుకు వెళుతున్నారో ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు**

వైసీపీ అధినేత జగన్ పై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట్లాడే విధానాన్ని జగన్ మార్చుకోవాలని అన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని... అధికారుల అంతు చూస్తామని జగన్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో ఉన్న అధికారులు జైళ్లకు వెళుతున్నారని చెప్పారు. వైసీపీ హయాంలో రూ. 420కి నెయ్యి కొని తిరుమలలో లడ్డూలు తయారు చేశారని విమర్శించారు. మళ్లీ అధికారంలోకి వస్తే రూ. 320కి కొంటారా? అని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు ఎందుకు జైళ్లకు వెళుతున్నారో జగన్ ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. లోకేశ్ చేసిన యువగళం పాదయాత్రలో వైసీపీ నేతలు ఏం చేశారో రికార్డులను వెనక్కి తీయిస్తే వారి అరాచకాలు బయటపడతాయని చెప్పారు. ప్రభుత్వాన్ని బెదిరించినంత మాత్రాన ప్రజలు మిమ్మల్ని నమ్మరని... మీరు మళ్లీ అధికారంలోకి



రావడం కలేనని వీర్రాజు అన్నారు. 2029లో కూడా కూటమే అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. వైసీపీ పాలనలో రోడ్డుపై ఒక్క గొయ్యి కూడా పూడ్చలేదని విమర్శించారు. గతంలో తనను గుడివాడకు వెళ్లకుండా అడ్డుకున్నారని చెప్పారు. తాను రామతీర్థం నుంచి కపిలతీర్థం వెళ్లడానికి కూడా జగన్ ప్రభుత్వం అనుమతించలేదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీపై ఉన్నంత గౌరవం తెలంగాణపై కూడా ఉందని చెప్పారు. ఏపీలోని అన్ని పార్టీలు బనకచర్లకు అనుకూలంగా మాట్లాడాలని కోరారు.

## పదవుల కోసం మాత్రం
# పార్టీ మారలేదు



బీఆర్ఎస్ నుంచి తాను బయటకు రావడానికి అనేక కారణాలు ఉన్నాయని, అయితే పదవుల కోసం మాత్రం పార్టీ మారలేదని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. శామీర్‌పేటలో హుజూరాబాద్ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హుజూరాబాద్ త్యాగాలకు అడ్డా అని కొనియాడారు. హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి అనేక పోరాటాలు చేశామని ఆయన గుర్తు చేశారు.కొంతమంది సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు తన అభిప్రాయాలను కేసీఆర్‌కు మొహమాటం లేకుండా చెప్పేవాడినని తెలిపారు. తాను అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని అన్నారు. తాను బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో హుజూరాబాద్ ఆత్మగౌరవం నిలబడిందని ఆయన వ్యాఖ్యానించారు.హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటమికి చాలామంది కుట్రలు చేశారని ఆయన ఆరోపించారు. కరీంనగర్ జిల్లాలో తాను అడుగు పెట్టని గ్రామాలు లేవని అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వార్డు సభ్యులను గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తాను పోరాటాలు చేయకుంటే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారా అని ఆయన ప్రశ్నించారు

# సీఏల భాగస్వామ్యంతో అవినీతికి చెక్

**సీఏ కోర్సు నిబద్ధతతో కూడుకున్న విద్య**

భారతదేశం గర్వించదగిన ఐసీఏఐ కుటుంబ సభ్యులు అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నేను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్ గా సీఏ ప్రాధాన్యత నాకు తెలుసు. ఇది కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధతతో కూడుకున్న విద్య. మా కుటుంబ వ్యాపారాల్లో సీఏల కష్టాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వ్యాపారాల్లో స్పష్టత లోపించినపుడు మేము సీఏ వైపే చూస్తాము. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే కాదు, వారు ఆర్థిక వృద్ధి చోదకులు. వారు వ్యాపారాలకు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయం చేస్తారు.

**చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు**

భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు నగరం. ఆశ్చర్యకరంగా గుంటూరు సిటీ వైద్యులు, ఇంజనీర్ల కంటే ఎక్కువగా సీఏలను తయారు చేస్తోంది. డాక్టర్లు, ఇంజనీర్లకంటే సీఏ చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎక్కువ. 10 వేల మంది సీఏ చదువుతున్నారు. అత్యుత్తమ ప్రతిభ, అధిక ఉత్తీర్ణత శాతంతో సమున్నత లక్ష్యాలు కలిగిన చార్డర్డ్ అకౌంటెంట్లు గుంటూరుకే సొంతం. గుంటూరు నుంచి గల్ఫ్, అమెరికా, ఆస్ట్రేలియా వరకు విస్తరించిన తెలుగు సీఏలు భారతదేశం గర్వపడేలా ప్రతిభను చాటుతున్నారు. సీఏ వృత్తిలో ప్రవేశించడం కష్టం, విస్మరించడం అసాధ్యం. వజ్రాన్ని తయారుచేయడం ఎంతకష్టమో సీఏ డిగ్రీ సాధించడం కూడా అంతే కష్టం.

**ఆర్థికాభివృద్ధిలో సీఏల పాత్ర కీలకం**

సీఏ వృత్తి పన్నులు, చట్టం, బ్యాంకింగ్, పెట్టుబడులు, సాంకేతికత, విధానం వంటి రంగాల్లో విస్తరించి ఉంది. ప్రతి బ్యాలెన్స్ షీట్ వెనుక ఒక టాలెంట్ బ్రెయిన్ ఉంటుంది. ఆ బ్రెయిన్ పేరే చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ). వికసిత్ భారత్ లో భాగంగా 2047నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్నది ప్రధాని మోదీ ఆకాంక్ష. కాగా, అందులో 2.4 ట్రిలియన్ డాలర్లు సాధించాలన్నది ఏపీ లక్ష్యం. ఇది కఠినమైనది అయినప్పటికీ అసాధ్యం కాదు. భారతదేశానికి గర్వకారణంగా నిలిచే భవిష్యత్ ఆర్థిక వృద్ధిలో భాగస్వామి కావడం ఏపీ బాధ్యతగా భావిస్తోంది. దేశ ఆర్థికాభివృద్ధిలో ఏపీ ప్రస్తుత వాటా 4.85 శాతం కాగా, 2047 నాటికి 6.67 శాతంగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

**క్వాంటమ్‌తో మారనున్న రూపురేఖలు**

సౌత్ ఆసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన చంద్రబాబు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఏపీ రూపురేఖలు మార్చబోతున్నారు. మేం మార్పు కోసం వేచిచూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళుతున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ, కడపలో స్టీల్ ప్లాంట్, విశాఖలో ఏఎన్ఎస్ఆర్, సత్వ జీసీసీతో పాటు ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు రాబోతున్నాయి.

**చంద్రబాబు నుంచి స్ఫూర్తి పొందా**

నేను విజనరీ లీడర్ చంద్రబాబు నుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75 ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారు. మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ, ఐటీ, ఫార్మా... అన్ని రంగాల్లో ఏపీని నెం.1గా నిలపాలన్నదే మా లక్ష్యం. రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నా. యువత రాజకీయాల్లోకి రావాలి. టీడీపీ యువత, విద్యావంతులను ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారిత ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యం. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. 1992లో చంద్రబాబు ప్రారంభించిన హెరిటేజ్‌ను నా తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి సమర్థవంతంగా నడిపిస్తున్నారు.

**సీఏల భాగస్వామ్యంతో అవినీతికి చెక్**

నేటి ప్రపంచంలో, ఐక్యూ మంచిది, ఈక్యూ మంచిది. కానీ టీక్యూ (టెక్ కోషెంట్) కూడా తప్పనిసరి. పదునుగా, నైతికంగా, తాజాగా ఉండండి. మీరే మా పెట్టుబడి. లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించి, ఆచరణాత్మకంగా, సానుకూలంగా ఉండండి. మీరు ఎంచుకున్న ప్రయాణం కష్టమైందే కానీ మీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. సీనియర్లు, మెంటర్లు, మెరుగైన ఎకోసిస్టమ్ ద్వారా మెళుకువలు నేర్చుకోండి. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్ముతారు, మేము మిమ్మల్ని నమ్ముతాం. సీఏ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదు, ఇది మీ జీవితానికి మణిహారం లాంటిది. భారతదేశ ఆర్థికవ్యవస్థకు మీరే గుండెకాయ. సీఏలు పాలనా వ్యవస్థలోకి వస్తే అవినీతిని రూపుమాపడం సులభతరమవుతుంది. మనమంతా కలసి భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్ ను ప్రగతిపథం వైపు నడిపిద్దాం. ఏపీ ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో సీఏలు భాగస్వాములు కావాలి... అంటూ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఐసీఏఐ వైస్ ప్రెసిడెంట్ డి. ప్రసన్నకుమార్, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ (%హా×=జ%) వైస్ ఛైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, గుంటూరు బ్రాంచీ ఛైర్మన్ ఎన్. రాజశేఖర్, సదరన్ ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్స్ స్టూడెంట్స్ అసోసియేషన్ (%హా×జూూూ%) గుంటూరు బ్రాంచీ ఛైర్మన్ చింతా రఘునందన్, వైస్ ఛైర్మన్ బి. ఝాన్సీ లక్ష్మి, కార్యదర్శి వనిమిరెడ్డి వి. నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలే కాదు... సమాజం కూడా క్లీన్ గా ఉండాలి

చిత్తూరులో పులివెందుల రాజకీయం

ఇటీవల బంగారుపాళ్యం రైతుల దగ్గరకు వచ్చి హడావుడి చేశాడు. మన ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే సదుద్ధేశంతో టన్ను మామిడికి టన్నుకు రూ.12 వేలు ఇచ్చేలా చేసింది. ప్రభుత్వం తరపున రూ.4 వేలు, కొనుగోలుదారులు రూ.8 వేలు చెల్లించే ఏర్పాట్లు చేశాం. రైతుల పరామర్శకు వచ్చి రోడ్లపై మామిడి పండ్లు పోసి పులివెందుల రాజకీయం చేశాడు. హత్యా రాజకీయాలు నా జీవితంలో లేవు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని, ప్రజలకు భద్రతకు కల్పించాలని భావించాను. హింసా రాజకీయాలు నా దగ్గర కుదరవు. గత ఐదేళ్లలో ప్రజలకు స్వేచ్ఛ లేదు. ఎన్డీఏ వచ్చాక ప్రజలు సంతోషంగా ఉన్నారు.

ప్రాజెక్టులు పూర్తిచేసి రుణం తీర్చుంటా

రాయలసీమకు నీళ్లు తెచ్చింది టీడీపీనే. హంద్రీనీవా, నగరి, గాలేరు, తెలుగుగంగ ప్రారంభించింది ఎన్టీఆర్. తెలుగుగంగ ద్వారా తిరుపతికి నీరు అందించాం. తిరుపతిలో గరుడ వారధి నిర్మించి మేమే. వారధిని అలిపిరి వరకూ తీసుకెళితే, ఆ దుర్మార్గులు మధ్యలో ఆపే ప్రయత్నం చేశారు. అవిలాల చెరువు సుందరీకరణను అడ్డుకున్నారు. రూ.3,850 కోట్లతో హంద్రీనీవా పనులు చేసి నీళ్లు విడుదల చేశాను. త్వరలో కుప్పం వరకూ నీరు అందిస్తాం. వెంకన్న చెంతకు హంద్రీనీవా నీరు వస్తుంది. మల్లెమడుగు ప్రాజెక్టు, బాలాజీ రిజర్వాయర్ రావాలి. మూలపేట చెరువు, కల్యాణ డ్యామ్‌కు నీళ్లు తీసుకొస్తాం. సోమశిల , స్వర్ణముఖి లింక్ కెనాల్ తీసుకొచ్చి వాటిని బాలాజీ రిజర్వాయర్‌కు కలుపుతాం. వీటిమధ్యలో వేణుగోపాల సాగర్ వస్తుంది. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి నేను పుట్టిన చిత్తూరుజిల్లా రుణం తీర్చుకుంటా.

పేద పిల్లలకు కుటుంబ పెద్దగా ఉంటా

రాష్ట్రంలో 15 లక్షల నుంచి 20 లక్షల పేదకుటుంబాలను పైకి తీసుకురావాలన్న సంకల్పంతో ముందుకెళుతున్నాం. 2029 నాటికికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీ ఆవిష్కృతం కావాలన్నది నా ఆశయం. ఈ పీ4 కార్యక్రమం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంది. ఆ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో పీ4 కార్యక్రమం సాకారమవుతుంది. బంగారం లాంటి పిల్లలకు చేయూతనిస్తే వారిలో విశ్వాసం పెరిగి మరో 10 మందికి సాయం చేసే శక్తి వస్తుంది. పిల్లలకు అవకాశం కల్పించే బాధ్యత నాది... పైకొచ్చే బాధ్యత వారిది. ఇంతకంటే సంతోషం మరొకటి ఉండదు. నిన్ననే 40 మంది పారిశ్రామిక వేత్తలతో సమావేశమయ్యాను. వారు వేల కుటుంబాలను దత్తత తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు... అని సీఎం చంద్రబాబు అన్నారు.

# ఆ డబ్బుతో ఐదు పోలవరం ప్రాజెక్టులు కట్టొచ్చు: మంత్రి నిమ్మల

ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా, పెంచిన పెన్షన్లను ఇంటివద్దకే అందిస్తున్నామని అన్నారు. ఏపీలో ఐదేళ్లలో ఇచ్చే పెన్షన్ సొమ్ముతో ఐదు పోలవరం ప్రాజెక్టులు నిర్మించవచ్చని, ఇచ్చిన హామీ మేరకు ఎక్కడా రాజీపడకుండా పెన్షన్ అందిస్తున్నామని మంత్రి నిమ్మల వివరించారు. గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు అస్తవ్యస్తం అయ్యాయని విమర్శించారు. “మూడు రాజధానులు అన్నారు... ఒక్క రాజధాని కూడా కట్టలేదు. రాష్ట్రానికి వచ్చిన కంపెనీలను తరిమేశారు. మద్యం, ఇసుక, మైనింగ్, భూములు... ఇలా అన్నీ కొల్లగొట్టారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆ తప్పులన్నీ సరిదిద్దుతూ వస్తోంది” అని నిమ్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మలతో పాటు ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ, కేఎస్ఎన్ఎస్ రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ దుష్ట సంస్కృతికి ఈ వ్యాఖ్యలు నిదర్శనం

వైసీపీ నేత, మాజీ మంత్రి రోజాపై నగరి టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అనుచిత వ్యాఖ్యలు చేసినట్టుగా ఆరోపణలు రావడం తెలిసిందే. గత కొన్నిరోజులుగా వైసీపీ నేతలు భానుప్రకాశ్ పై నిప్పులు చెరుగుతున్నారు. తాజాగా, వైసీపీ అధినేత జగన్ తొలిసారిగా ఈ వ్యవహారంపై స్పందించారు. రోజాపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో భారీ ట్వీట్ చేశారు. “మాజీ మంత్రి రోజాపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయం. తెలుగుదేశం పార్టీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ గట్టిగా మాట్లాడుతున్నందుకు, వాటిని ప్రశ్నిస్తున్నందుకూ ఓర్చుకోలేక, రెండుసార్లు ఎమ్మెల్యేగానూ, మంత్రిగానూ పని చేసిన నా సోదరి రోజాను అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దూషించారు. ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదు. తమను విమర్శించే మహిళల గొంతు నొక్కడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీలో ఒక తంతుగా మారిన అత్యంత హేయమైన సంస్కృతికి ఇది ఒక నిదర్శనం. వ్యక్తిత్వ హననం ద్వారానే చంద్రబాబు తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నారు. నిజం చెప్పాలంటే ఒక మహిళపై అత్యంత హేయంగా ఆరోపణలు చేసి, దుష్ప్రచారం చేసి ఆయన ఉన్నత పదవి పొందారు. అప్పటి నుంచే వ్యక్తిగత దాడులు, స్త్రీలను ద్వేషించే తత్వం తెలుగుదేశం పార్టీకి ఒక బ్రాండ్‌గా మారింది. ధైర్యంగా మాట్లాడే మహిళలను భయపెట్టి వారి నోరు మూయించడానికి నిస్సిగ్గుగా అత్యంత అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడంతో పాటు, విమర్శించడాన్ని ఆ పార్టీ నాయకులు ఒక ఆనవాయతీగా పెట్టుకున్నారు. ఆ కోవలోనే గత ఏడాది కాలంగా అనేక మంది మహిళా నాయకురాళ్లను వారు దారుణంగా వేధించారు, అవమానించారు. తనపై ఒక ఎమ్మెల్యే చేసిన అత్యంత హేయమైన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేయడానికి రోజా వెళ్లగా, వాస్తవాలు స్పష్టంగా కళ్లెదుటే కనిపిస్తున్నా పోలీసులు తిరిగి ఆమెపైనే సందేహాలు వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఎంత దారుణంగా మారింది? టీడీపీ గుండాలను రక్షించేందుకు వారు ఏ స్థాయిలో తమ బాధ్యత, కర్తవ్యాన్ని మర్చి వ్యవహరిస్తున్నారన్నది చూపుతున్నాయి.

నిజానికి ఒక్క రోజా విషయంలోనే కాదు. మాజీ మంత్రి విడదల రజని, కృష్ణా జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికతో పాటు, మా పార్టీకి చెందిన పలువురు నాయకుల కుటుంబ సభ్యుల విషయంలో కూడా చాలా అవమానకర ఘటనలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఏ మాత్రం రక్షణ లేకుండా పోయింది. వారికి కనీస గౌరవ, మర్యాదలు దక్కడం లేదు. వారికి ఏ విధంగానూ న్యాయం జరగడం లేదు. ఇకనైనా మాజీ మంత్రి రోజాను దారుణంగా అవమానించిన ఎమ్మెల్యే భానుప్రకాశ్ ను తక్షణమే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి” అంటూ జగన్ డిమాండ్ చేశారు.

# స్వచ్ఛాంధ్ర : స్వర్ణాంధ్ర పనితీరులో పేట మున్సిపాలిటీకి 15వ ర్యాంకు : ప్రత్తిపాటి

## - ప్రజల సహకారంతోనే స్వచ్ఛ చిలకలూరిపేట సాధ్యమవుతుంది : ప్రత్తిపాటి.

## - కాలువలు, రోడ్లు ఆక్రమించిన వారు తక్షణమే ఆక్రమణలు తొలగించాలి : ప్రత్తిపాటి.

## - ప్రజలు.. వాహనదారుల ఇబ్బందులు దృష్ట్యానే రోడ్ల విస్తరణ చేపడుతున్నాం : ప్రత్తిపాటి.

అక్షర విజేత చిలకలూరిపేట

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరి సహకారంతో రాష్ట్రంలోని 100కు పైగా మున్సిపాలిటీల్లో చిలకలూరిపేట మున్సిపాలిటీ స్వచ్ఛాంధ్ర ర్యాంకుల్లో 15వ స్థానంలో నిలిచిందని, అందుకు కారణమైన అధికారులు.. సిబ్బంది.. కౌన్సిలర్లను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కూటమిప్రభుత్వ సంకల్పం.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పిలుపుతో శనివారం పట్టణంలో జరిగిన స్వచ్ఛాంధ్ర %-% స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి.. చెత్తసేకరణ నిమిత్తం రూ.4లక్షలతో కొనుగోలు చేసిన తోపుడుబండ్లు, డస్ట్ బిన్లను మున్సిపల్ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ విభాగంలో బాగా పనిచేసిన కార్మికులను ప్రత్తిపాటి అభినందనలు తెలిపి సత్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన ప్రత్తిపాటి.... కార్యక్రమంలో భాగంగా ప్రజలతో కలిసి స్వచ్ఛాంధ్ర ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ పట్టణంలోని మద్దిమల్లయ్య వీధి నుంచి మెయిన్ బజార్.. మెడికల్ బజార్ మీదుగా కళామందిర్ కూడలివరకు సాగింది.

**ప్రజల సహకారంతోనే స్వచ్ఛత -శుభ్రతలో అగ్రస్థానంలో నిలుస్తాం..**

ప్రభుత్వ నిర్ణయాలు.. విధానాలకు తోడు ప్రజలు సహకరిస్తేనే చిలకలూరిపేట పట్టణం స్వచ్ఛత : శుభ్రతలో అగ్రస్థానంలో ఉంటుందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే ముఖ్యమంత్రి అనుకున్న స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర సాకారమవుతుందన్నారు. పట్టణంలో సేకరించే చెత్తను నిత్యం వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్లకు తరలిస్తున్నారని, డంపింగ్ యార్డ్ లను కూడా సుందరీకరించే పనులు చురుగ్గా జరుగుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు.

**కాలువలు, రోడ్లపై ఉన్న దుకాణాలు.. బండ్లను వెనక్కు పెట్టుకోండి..**

పట్టణంలోని ఆక్రమణల్ని తొలగించి, రోడ్ల విస్తరణ చేపట్టనున్నామని, వీధి వ్యాపారులు...



దుకాణదారులు ఎవరూ రోడ్లను ఆక్రమించవద్దని, ఇప్పటికే కాలువలు దాటి ముందుకు వ్యాపారాలు పెట్టుకున్నవారు స్వచ్ఛందంగా వెనక్కు పెట్టుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కాలువలపై ఆక్రమణలు పెరగడంతో మురుగునీటి సరఫరాకు కూడా అడ్డంకులు ఏర్పడుతున్నాయన్నారు. దుకాణదారులు.. చిరువ్యాపారులు ప్రజల కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సహకరించాలన్నారు. అప్పుడే రోడ్ల విస్తరణ జరిగి.. ప్రజలకు, ముఖ్యంగా వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. స్వచ్ఛాంధ్ర ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, వైస్ చైర్మన్ గోల్డ్ శ్రీను, టీడీపీ నాయకులు పఠాన్ సమద్ ఖాన్, గంగా శ్రీనివాసరావు, కందుల రమణ, మద్దిబోయిన శివ, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# స్వామి వారి ని దర్శించుకున్న ఎ.పి సమాచార కమిషనర్



అక్షర విజేత సింహాచలం:: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్,చావలి సునీల్ వరాహ లక్ష్మి నరసింహస్వామి వారిని శనివారం దర్శించుకున్నారు, వీరికి ఆలయ కార్య నిర్వహణాధికారి వేంద్ర త్రినాథ రావు స్వాగతం పలుకగా ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు నాదస్వర వేదమంత్రాలతో ఆశీర్వదించి, స్వామివారి కప్పస్తంభము ఆ లింగనము చేయించి,స్వామివారి బేడ మండపం ప్రదక్షణ అనంతరము స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన పిదప ఆలయ కార్య నిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు స్వామి వారి జ్ఞాపిక ,ప్రసాదములను అందజేశారు వీరితో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి తిరుమలేశ్వరరావు ,పర్యవేక్షణ అధికారి జివిఎస్కె ప్రసాద్, పి ఆర్ ఓ నాయుడు తదితరులు ఉన్నారు.

# మంగళగిరి ఖబరస్తాన్ పరిరక్షణకు ప్రత్యామ్నాయ రహదారి మార్గాల అభివృద్ధిపై ముస్లిం ధార్మిక సంస్థలవిజ్ఞప్తి.



అక్షర విజేత మంగళగిరి:
మంగళగిరి పట్టణంలో రెండు వందల సంవత్సరాలుగా ఉన్న ఖబరస్తాన్ను రహదారి విస్తరణ పేరుతో కొంత భాగాన్ని తొలగించాలన్న మున్సిపాలిటీ ప్రతిపాదనపై ముస్లిం సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. పట్టణంలోని తబ్లీగ్ జమాత్, జమాతే ఇస్లామీ హింద్, అహ్లె సున్నత్ వల్ జమాత్, జమియతె అహ్లె హదీస్ వంటి ధార్మిక సంస్థల ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ జనాబ్ షేక్ అబ్దుల్ అజీజ్ మరియు డైరెక్టర్ షేక్ అక్రమ్ గార్లను కలిసి, ఖబరస్తాన్ భూమిని రహదారి విస్తరణకు వినియోగించకూడదని విజ్ఞప్తి చేశారు.ముస్లింల జనాభా 3000 మంది ఉన్నప్పటి నుండి జనాభా 50,000లకు పైగా పెరిగినా,ఈ ఖబరస్తాన్నే మృతుల అంత్యక్రియల కోసం ఉపయోగిస్తున్నామని, ఈ ఖబరస్తాన్ వక్ఫ్ బోర్డు నోటిఫై చేసిన స్థలం కావడంతో దీని పరిరక్షణ వక్ఫ్ బోర్డు బాధ్యతగా పేర్కొన్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీ ప్రతిపాదించిన తెనాలి రోడ్డులో అనేక మలుపులు ఉండటంతో ఇది విస్తరణకు అనుకూలంగా లేదని, ఇందులో పలు మతపరమైన ప్రదేశాలు ఖబరస్తాన్, దేవాలయాలు, చర్చి ఉండటం వలన అన్ని మతాల మనోభావాలు, విశ్వాసాలు దెబ్బతినే అవకాశం ఉందని సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా తెనాలి రోడ్డు మంగళగిరి చేనేత వ్యాపారానికి ప్రధాన కేంద్రంగా ఉండటంతో వాణిజ్యపరమైన నష్టాలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో తెనాలి రోడ్డును వన్ వే గా చేసి, జాతీయ రహదారిని నేరుగా కలిపే ప్రత్యామ్నాయ మార్గాలను అభివృద్ధి చేయడం ద్వారా ట్రాఫిక్ ను సమర్ధంగా నియంత్రింత్రవచ్చ న్నారు ఖబరస్తాన్, దేవాలయాలు, మరియు చర్చి లకు హాని కలిగించకుండా అన్ని మతాల విశ్వాసాలను, మనోభావాలను కాపాడుతూ ప్రగతిని సాధించాలని ముస్లిం ధార్మిక సంస్థలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి

# సంక్లిష్ట గుండె సమస్యలకు నూతన పరిష్కారం కనుగొన్న కెఎల్ యు పరిశోధనా విద్యార్ధిని.

### -కెఎల్ యు పరిశోధన విధ్యార్ధిని శ్రేయ కొసనం.



అక్షర విజేత వడ్డేశ్వరం:
కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని ఫార్మసీ కళాశాలలో పరిశోధన విధ్యార్ధిని శ్రేయ కొసనం గుండె సంభందింత సమస్యలకు మొక్కల ఆధారిత చికిత్సలకు నూతన పరిష్కారాలను కనుగొన్నట్లు కెఎల్ ఫార్మసీ కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రాజేశ్వరి పసుపుల మార్గదర్శకత్వంలో గుండె సంభందింత వ్యాదులపై పరిశోధన చేసిన శ్రేయ కొసనం సాంప్రదాయ మొక్కల నుండి పలు రకాల గుండెకు ఏర్పడే పలు రకాల సమస్యలకు ఔషదాలు తయారు చేయవచ్చుననే నివేధికను తయారు చేసినట్లు ఆయన తెలిపారు. అందుకు గాను శ్రేయ కొసనం కెఎల్ ఫార్మసీ కళాశాల నుండి పిహెచ్ డి డిగ్రీని అందుకున్నట్లు తెలిపారు. ఆమె చేసిన పరిశోధనను మెడికల్ పరిభాషలో ఇన్వెస్టిగేషన్స్ ఆన్ మిథైల్ గ్లైకోసైడ్ అండ్ సిన్నమోయిల్ డెరివేటివ్ ఫ్రమ్ అగనోస్మా డైకోటోమా ఎగైనెస్ట్ మయోకార్డియల్ ఇస్కీమియా-రిపెర్ఫ్యూజన్ ఇంజురీ, ఇంటిగ్రేటింగ్ కంప్యూటేషనల్ టెక్నిక్స్ విత్ సెల్ లైన్ వాలిడేషన్ యూజింగ్ హెచ్9సి2 కార్డియో మయోసైట్స్ అనే తన థీసిస్‌కు గాను కెఎల్ యు ఫార్మసీ కళాశాల వారు శ్రేయ కొసనమ్ కు పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు పేర్కొన్నారు. సాంప్రదాయ ఔషధ మొక్కల నుండి నెట్‌వర్క్ ఫార్మకాలజీ ద్వారా బహుళ-లక్ష్య చికిత్సా వ్యూహాలను అభివృద్ధి చేయడంపై ఆమె పరిశోధన దృష్టి సారించినట్లు తెలిపారు. హెచ్9సి2 సెల్ నమూనాలలో ప్రయోగాత్మక ధ్రువీకరణతో గణన అంచనాను కలపడం ద్వారా, ఆమె పని అనువాద, బహుళ విభాగ విధానాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమగ్ర అధ్యయనం సాంప్రదాయ వైద్యం, ఆధునిక ఔషధ శాస్త్రాన్ని వారధిగా చేసుకుని, సంక్లిష్ట గుండె పరిస్థితులను లక్ష్యంగా చేసుకుని మొక్కల ఆధారిత చికిత్సలకు నూతన దిశలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమెను కెఎల్ ఫార్మసీ కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి, డైరెక్టర్ డాక్టర్ బుచ్చి నాయుడు, ఆర్ ప్యాక్ చైర్మన్ డాక్టర్ నరేంద్ర ఆమెను అభినందించారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై అవగాహనకల్పన..

### -ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు

### -మాజీ మండల టీడీపీ కన్వీనర్ శాఖమూరి నారాయణ నాయుడు

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం మర్రిపాడు గ్రామంలో దుకాణ దారులకు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం విశిష్టతను ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు మరియు మాజీ మండల టీడీపీ కన్వీనర్ శాఖమూరి.నారాయణ నాయుడు ఆహ్వానం కల్పించడం తో పాటు దాని యొక్క విశిష్టతను ప్రజలందరికీ క్షుణ్ణంగా అర్థమయ్యే రీతిలో వివరిస్తూ కార్యక్రమం జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



# బహిరంగ ధూమపానానికి రెండు వందలు జరీమానా



అక్షర విజేత గోపాలపట్నం::ఈ నగరానికి ఏమయింది బహిరంగ ధూమపానం చట్టరిత్యానేరం అందుకు ఐదు వందల వరకూ జరీమాన అంటూ ధియేటర్ లలో ప్రభుత్వం యాడ్సు ఇస్తున్నారు, అయితే గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడ బహిరంగ ధూమపానం చేసినా రెండువందల రూపాయల వరకు జరీమానా విధించి రసీదు ఇస్తున్నారు, పాన్ షాప్ ల దగ్గర,బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేస్తున్నది ఎక్కువగా యువతె వృత్తి రిత్యా టెన్సన్ తొ ఉద్యోగులు,వివిధ కారణాలతొ విద్యార్ధులు,ఒంటరి తనంతొ వృద్దులు,ఫేషన్ తొ కొంతమంది ధూమపానం చేస్తుంటారు,భహిరంగ ప్రదేసాలలొ ధూమపానం చేయడం వల్ల ప్రక్కనున్న అలవాటు లేనివారు కూడా ఆ పొగకు బలయిపోయి అనారోగ్యం పాలవుతున్నారు, ఇటువంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకె జరీమానా వేస్తున్నారు పోలీసులు,అలాగె మైనారిటీ తీరని పిల్లలకు సిగరెట్లు అమ్ముతున్న పాన్ షాప్ యజమానులకు రెండువందల జరీమానా విధిస్తున్నారు.

# సామాన్యునిపై విద్యుత్ భారాలు మోపే స్మార్ట్ మీటర్ల బిగింపు ఉపసంహరించుకోవాలి

### -సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

అక్షర విజేత మంగళగిరి:
సామాన్యునిపై విద్యుత్ బారాలు మోపే స్మార్ట్ మీటర్ల బిగింపుతో సామాన్య మధ్యతరగతి ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. శనివారం మంగళగిరి మండలం చిన్న కాకాని గ్రామంలో సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లబిగింపునుఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు. విద్యుత్ చార్జీల పెంపు పేద మధ్యతరగతి ప్రజలపై పెనుబారంగా మారాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూరుస్తూ, ప్రజల నడ్డి విరుస్తున్నాయని అన్నారు. అదానికి లాభం చేకూర్చే విధంగా స్మార్ట్ మీటర్లను కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలలో అమలుపరుస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తుందని ఆరోపించారు. స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే ప్రజలు ప్రతిఘటించాలని ఆయన తెలిపారు. స్మార్ట్ మీటర్ల వలన విద్యుత్ వినియోగదారులకు తీరం నష్టం జరుగుతుందని అన్నారు. సెల్ ఫోన్ రీఛార్జ్ చేసినా విధంగా విద్యుత్ మీటర్ను రీఛార్జ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ట్రూప్ చార్జీలు ఇంధన సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదానీతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సిపిఎం మండల కార్యదర్శి వద్దంటి దుర్గారావు లు మాట్లాడుతూ ప్రజలకు పెనుబారంగా మారినా స్మార్ట్ మీటర్లను విద్యుత్తు సర్దుబాటు చార్జీలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రజలు సర్దుబాటు చార్జీలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటే అదాని స్మార్ట్ మీటర్ బిగించి విద్యుత్ను అదాని కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడం వలన అర్ధరాత్రి అపరాత్రి అని లేకుండా రీఛార్జ్ అయిపోతే ఆగిపోతాయని వారు అన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల పై ప్రజలకు అవగాహన కల్పించి విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరిచేందుకు సభలు సమావేశాలు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని వారు స్పష్టం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కటారి జేసుదాస్, జాలాది విజయేందర్ రావు, పంతగాని మరియదాసు, జూటూరు శంకర్రావు, షేక్ మదీనా, పొదిలి మరియదాసు, జాలాది నవీన్, తాడిబోయిన నరేంద్ర, సిపిఎం నాయకులు జిల్లా కమిటీ సభ్యులు భీమిరెడ్డి కోటేశ్వరి, తమ్మ ప్రసాద్ రెడ్డి, గండికోట బాబు వరప్రసాద్, సీతారామాంజనేయులు, గద్దం అజయ్, మేడా శివయ్య, పాలేటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు



# మంత్రి నారా లోకేష్ చొరవతో రహదారులకు మహర్దశ

### -ఇప్పటికే పలు రోడ్ల నిర్మాణం పనుల పూర్తి

### మంగళగిరి -తెనాలి-నారా కోడూరు నాలుగు వరుసల రహదారి పనులు త్వరలోనే ప్రారంభం...

### -హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు









అక్షర విజేత మంగళగిరి:
రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని రహదారులకు మహర్దశ పట్టింది. గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో ఆనాటి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి నియోజకవర్గంలో పలు రహదారుల నిర్మాణానికి తన వంతు కృషి చేసినా....కాలక్రమేణా గుంతలమయంగా మారిన పలు రహదారులతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గత ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గుంతలమయంగా మారిన పలు రహదారుల అభివృద్ధికి సుమారు రూ.800 కోట్ల నిధులను కేటాయించింది. అందులో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలో పలు రహదారుల అభివృద్ధికి సైతం కూటమి ప్రభుత్వం నిధులను కేటాయించింది. మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని రహదారులకు మహర్దశ పట్టడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తోన్నారు. ఇప్పటికే మంగళగిరి -తెనాలి రోడ్, రేవేంద్రపాడు-శృంగారపురం రోడ్, కంఠం రాజు కొండూరు-చిలువూరు రోడ్లతో పాటు దుగ్గిరాల మండలంలోని ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున డొంక రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. కుంచనపల్లి నుంచి వయా వడ్డేశ్వరం కెఎల్ యూనివర్సిటీ మీదుగా రేవేంద్రపాడు సెంటర్ వరకు రోడ్డు నిర్మాణ పనులు చకచకా జరుగుతోన్నాయి.

**మంగళగిరి -తెనాలి-నారా కోడూరు నాలుగు వరుసల రహదారి పనులు త్వరలోనే ప్రారంభం...**

మంగళగిరి- తెనాలి- నారాకోడూరు మధ్య 40.05 కి.మీ రహదారులను నాలుగు వరుసలకు విస్తరణ కోసం సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) ను సంబంధిత శాఖల అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. ఇందుకోసం కూటమి ప్రభుత్వం రూ. 1.12 కోట్ల నిధులను కేటాయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, మంగళగిరి నియోజకవర్గం నుంచి నారా లోకేష్ అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించడంతో ఈ ప్రాంత రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. ఏడాది కాలంలోనే ఆయా గ్రామాల మధ్య తారు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు పలు రోడ్ల నిర్మాణాలను సైతం ఇప్పటికే పూర్తి చేయడంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్లాస్టిక్ కవర్లు వద్దు పేపర్ కవర్లు ముద్దు

## తాడేపల్లి ఎంటిఎంసి కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ తాడి బోయిన భాస్కర్, మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఉయ్యాల శ్రీనివాసరావు,పట్టణ తెలుగు యువత అధ్యక్షులు జి.నాగేశ్వరరావు,అద్దంకి మురళి,సీనియర్ నాయకులు కొయ్యగుర మల్లేశ్వరరావు తాడి బోయిన గోపి,ఆడపానరేష్, డ్వాక్రా మహిళలు,ఎంటిఎంసిఅధికారులు, సచివాలయం సిబ్బందివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత తాడేపల్లి
స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి ఎంటిఎంసి కార్యాలయం ఎదుట శనివారం ఎంటిఎంసీ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్,టీడీపీ నాయకులు తాడేపల్లిలోని పలు పాఠశాలల విద్యార్థులు, డ్వాక్రా మహిళలు,సచివాలయ సిబ్బంది,ప్లాస్టిక్ వద్దు పేపర్ కవర్ల ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు.డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.
నేల కాలుష్యంతో కీలక భూమిక పోషిస్తున్న ప్లాస్టిక్ సంచులు మానవాళికి పెను సవాల్ విసురుతున్నాయని అటు మూగజీవాల ప్రాణాలను సైతం హరిస్తున్నాయని ఇదే కొనసాగితే రానున్న భవిష్యత్ తరాలు అనారోగ్య సమాజంలో జీవించాల్సిన దుస్థితి ఏర్పడుతుందని అన్నారు.ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గోనె (జూట్) సంచుల వాడకం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని
అన్నారు.ఇందులో ప్రభుత్వాల పాత్ర కన్నా ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని అన్నారు.టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ,టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ ఇంటి నుంచి బయలుదేరే ముందే గోనె సంచి పట్టుకోవడం రానున్న ఆరోగ్యకర సమాజానికి నాంది అని అన్నారు.నేటి సమాజంలో ప్లాస్టిక్ వాడకం సర్వసాధారణమైంది. దీని వల్ల కలిగే అనార్థాలు కళ్ల ముందు కనిపిస్తున్నా పట్టించుకోని బాధ్యతారాహిత్యం అందిరిలోనూ వ్యాపిస్తుందని అన్నారు.మనం తీసుకునే అనేక రకాల ఆహారపదార్థాల ద్వారా ప్రమాదకర రసాయనాలు కడుపులోకి వెళ్లి అనర్థాలకు దారి తీస్తున్నాయని అన్నారు. దేశీయంగా సగటు వ్యక్తి నిత్య జీవితంలో ప్లాస్టిక్ సంచుల వాడకం ఓ భాగమైంది. వీటివల్ల ఎన్ని అనార్థాలున్నాయో నిపుణులు, విశ్లేషకులు, పలు అధ్యయన సంస్థలు ఎప్పటికప్పుడు వెల్లడిస్తున్నా ప్రజల్లో అవగాహన పెరగకపోగా, కనీస చైతన్యం రాకపోవడం భవిష్యత తరాలకు ఆందోళనకర సంకేతాలు చూపుతున్నాయని అన్నారు.పర్యావరణాన్ని కాపాడుకోవడంలో బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు తన కర్తవ్యంగా భావించాలని అన్నారు.టీడీపీ తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు,టీడీపీ రాష్ట్ర బీసీ సెల్అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ ,మాజీ కౌన్సిలర్స్ ఇట్టా భాస్కర్, కాటబత్తుని నిర్మల,సాగర్, సీనియర్ నాయకురాలు కొసరాజు శైలజ, రాష్ట్ర

# భావితరాల భవిష్యత్తు కోసం ప్లాస్టిక్ నిషేధిద్దాం



అక్షర విజేత మంగళగిరి:
స్వచ్ఛ భారత్ – స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ మంగళగిరి... కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఎంటిఎంసీ కమిషనర్ అలీమ్ భాష ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు గాలిగోపురం వద్ద ఏర్పాటుచేసిన స్టాల్స్ లో ప్లాస్టిక్ ని రీసైకిలింగ్ చేసే విధానాలు వినియోగాన్ని తగ్గించే విధంగా కొన్ని సూచనలు ఏర్పాటు చేయటం జరిగింది మంగళగిరి నగరంలోని పాఠశాలల విద్యార్థినులతో మానవహారం గా ఏర్పాటు చేసి పిల్లలందరికీ ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన కలగజేయడం, ప్రతిజ్ఞ చేయించడం జరిగినది.ఈ కార్యక్రమం గాలిగోపురం వద్ద నుండి మిద్దె సెంటర్ వరకు కొనసాగింది..ఎంటిఎంసీ కమిషనర్ శ్రీ అలీమ్ భాష మాట్లాడుతూ నారా లోకేష్ స్ఫూర్తితో మంగళగిరి నియోజకవర్గంలో ప్రజలకు అవగాహన కల్పించే దిశగా ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రజలందరూ అర్థం చేసుకొని ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని తెలిపారు....బిజెపి నాయకులు తుల్లిమిల్లి రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమం గత 11 సంవత్సరములుగా మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ కొన్ని వేల కోట్ల రూపాయల ఖర్చుతో అమలుపరుస్తున్నారని అందులో భాగంగా మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు స్వచ్ఛ ఆంధ్ర ద్వారా నిరంతరం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని, మన మంగళగిరి శాసనసభ్యులు మంత్రివర్యులు నారా లోకేష్ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ మంగళగిరి అనే కార్యక్రమం ద్వారా మంగళగిరి నియోజకవర్గంలోని ప్రజలందరికీ స్వచ్ఛత పాటించే విధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిరంతరం చేస్తున్నారని... మనం వ్యాపార సంస్థల నుండి వస్తువులు కొనుగోలు చేసి ప్లాస్టిక్ కవర్లలో ఆ వస్తువులు ఇంటికి తీసుకువచ్చి ప్లాస్టిక్ కవర్లను డస్ట్ బిన్ లో మరియు రోడ్లపైన కాలువల్లో వేయటం వల్ల... రోడ్లమీద కవర్లను ఆవులు తిని వాటి ప్రాణాల్ని పోగొట్టుకుంటున్నాయని,కాలువల్లో వేయడం ద్వారా మురుగునీరు చేరి దోమల వ్యాప్తి చెంది అనారోగ్యం పాలవుతున్నామని, ఈ ప్లాస్టిక్ భూమిలో కలవడం వలన జల కాలుష్యం పర్యావరణ కాలుష్యం జరుగుతుందని, ప్లాస్టిక్ కవర్ల ద్వారా ఆహారాన్ని తెచ్చుకొని తినడం వలన ప్లాస్టిక్ లోని రసాయన పాలికల్స్ వలన అత్యధిక మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని తద్వారా ఎలాంటి చెడు అలవాట్లు లేకపోయినా అనారోగ్యంతో ప్రాణాలు పోగొట్టుకుంటున్నామని, ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే మన జీవన విధానంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి మనం భావితరాలకు మార్గదర్శకంగా ఉండాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎంటిఎంసీ ఎడిషనల్ కమిషనర్ శకుంతల, బిజెపి నాయకులు పంచమర్తి ప్రసాద్ , టిడిపి నాయకులు గుత్తికొండ ధనుంజయ్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ టిడిపి వార్డు అధ్యక్షులు నల్లగొర్ల శివరామకృష్ణ ,మున్సిపల్ అధికారులు విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు

# ఎంపీడీవో కార్యాలయంకు ఆనం చిత్రపటం బహూకరణ..



### -ఆనం వీరాభిమాని దుద్దుగుంట శ్రీనివాసులు

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :
మర్రిపాడు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి యొక్క చిత్రపటాన్ని ఆయన యొక్క వీరాభిమాని ఇర్లపాడు గ్రామ నివాసి దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా బహుకరించడం జరిగింది.ఇటీవల మంత్రి ఆనం మర్రిపాడు మండల పర్యటన లో భాగంగా విచ్చేసిన సందర్భంగా మండల కేంద్రంలో గల గెస్ట్ హౌస్ ఆవరణంలో మంత్రి చేతుల మీదుగా ఆయన యొక్క చిత్రపటాన్ని ఎంపీడీవో కార్యాలయం కు అందించడం చాలా సంతోషించదగ్గ విషయమని ఆయన యొక్క విరాభిమాని శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..



అక్షర విజేత మంగళగిరి:
ఇంజనీరింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న సమ్మె శనివారం నాటికి ఏడో రోజు చేరింది. పారిశుద్ధ కార్మికులు, ఇతర కార్మికులు చేస్తున్న సమ్మె మూడో రోజు చేరింది. మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. సమ్మె శిబిరం వద్ద ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తూ వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులు అనేక సంవత్సరాలుగా సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి కొంత ప్రభుత్వం దిగి వచ్చి, ఈ మేరకు రాత్రి మంత్రి నారాయణ మాట్లాడటం జరిగిందని అన్నారు. అయితే ఎంత పెంచుతారు అనేది చెప్పలేదని తెలియజేశారు. ఏదేమైనా కార్మికులతో మాట్లాడి నిర్ణయం చెబుతామని మంత్రికి చెప్పినట్లుగా ఉమామహేశ్వరరావు తెలిపారు. సంవత్సరాలుగా మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఇతర కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. పెండింగ్లో సంవత్సరాల తరబడి ఉన్నాయని తెలిపారు. సంవత్సరం కాలంగా అధికారుల దృష్టికి, మున్సిపల్ శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ పరిష్కారం చేయడం లేదని అన్నారు. ఈనెల 21వ తేదీన ఇంజనీరింగ్ కార్మికులకు జీవో వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఆ జీవోతోపాటు అన్ని రకాల కార్మికుల సమస్యలు పరిష్కారాన్ని కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బదిలీ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, ఎం బుక్ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. 12వ పిఆర్సి వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ ను రద్దు చేస్తే కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు కొంతమంది, టిడిపి నాయకులు కార్మికులను బెదిరిస్తున్నారని విమర్శించారు. బెదిరింపులకు బెదిరిపోయే యూనియన్ కాదని అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం రవి మాట్లాడుతూ జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె ప్రారంభించి ఏడు రోజులు అవుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. వర్షాలు పడుతున్నాయని, ప్రజలు అనారోగ్యాన్ని గురి అయ్యే అవకాశం ఉందని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, సిఐటియు నాయకులు వివి జవహర్లాల్, సిఐటియు సీనియర్ నాయకులు జె వి రాఘవులు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈమని అప్పారావు, సిఐటియు మంగళగిరి రూరల్ నాయకులు యు దుర్గారావు సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేసి సంఘీభావం తెలియజేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు కే శ్రీనివాసరావు, ఎం శ్రీనివాసరావు, వి శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వరమ్మ, వై శివ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు

### -నిబంధనలన్నీ తప్పనిసరిగా పాటించాలి

### -అధికారులతో సహకరించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటాం



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేటలో జిల్లా రవాణా శాఖాధికారి జి. సంజీవ్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు, శనివారం, స్థానిక కార్యాలయంలో ఆటో రిక్షా డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ డి.చెన్నకేశవులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మోటారు వాహన తనిఖీ అధికారి ఎన్. గోపాల్ ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని, వెనుక డోర్లు తెరిచి ఉంచడం, డ్రైవర్‌కు ఇరుపక్కలా ప్రయాణికులను కూర్చోబెట్టుకోవడం నిషిద్ధమని ఆయన స్పష్టం చేశారు. అధిక శబ్దంతో కూడిన టేప్ రికార్డర్‌లను వాడి శబ్ద కాలుష్యం చేయకూడదని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని సూచించారు.ప్రయాణికులతో అసభ్యంగా ప్రవర్తించకుండా మర్యాదగా ఉండాలని, తనిఖీ అధికారులు అడిగినప్పుడు చూపించేందుకు వీలుగా వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు వాహనంలో ఉంచుకోవాలని గోపాల్ డ్రైవర్లకు తెలియజేశారు.ఈ నిబంధనలన్నీ తప్పనిసరిగా పాటించి తనిఖీ అధికారులతో సహకరించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

